RNI: TELTEL12215
https://youtube.com/@PrabhathasuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

RANGAREDDY, EDITION : 01, VOLUME :181 EDITOR: CHERUKU UPENDAR, DATE : THURSDAY 16 NOVEMBER 2023 PAGES:4 RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 181 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : గురువారం 16 నవంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-

## కాంగ్రెస్‌పై ప్రజల ఆగ్రహం : మోడీ

### బీజేపీకే ఓటు వేయాలని విజ్ఞప్తి



**న్యూఢిల్లీ-ప్రభాతసూర్యుడు:** కాంగ్రెస్ వంశ పారంపర్య, ప్రతికూల రాజకీయాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. అభివృద్ధి కోసం బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో చివరి దశ, మధ్యప్రదేశ్ అసెంబ్లీ

మిగతా 2లో

## కాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### 36 మంది బస్సు ప్రయాణికుల మృతి

**జమ్మూ- ప్రభాత సూర్యుడు:** జమ్ము కాశ్మీర్ చినాబ్ లోయలోని దొడా జిల్లాలో బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 36మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. మరో 19మంది తీవ్రంగా గాయపడ్డారు. 300 అడుగుల లోతైన గోతిలో బస్సు పడడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరగడానికి కొద్ది నిముషాలు ముందుగానే చెక్‌పాయింట్‌ను దాటిన బస్సు ఒక్కసారిగా రోడ్డుపై నుంచి జారి అస్సార్ ఏరియాలోని లోయలో పడిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదానికి గల కారణమేంటో వెంటనే తెలియరాలేదు. పెద్ద

మిగతా 2లో



## ఫైనల్లో భారత్

■ ఉత్కంఠ సెమీస్‌లో కివీస్‌పై గెలుపు ■ భారత్ 397/4, న్యూజిలాండ్ 327/10

**ముంబయి- ప్రభాత సూర్యుడు**

ప్రపంచకప్ నాకౌట్లో న్యూజిలాండ్ అడ్డు తొలగింది. పరుగుల వరద పారిన వాంఖడెలో కివీస్‌పై ఉత్కంఠ విజయం సాధించిన ఆతిథ్య భారత్ ప్రపంచకప్ ఫైనల్లోకి ప్రవేశించింది. కోహ్లి (117), శ్రేయస్ (105), గిల్ (80) మెరుపులతో తొలుత భారత్ 397 పరుగుల భారీ స్కోరు చేసింది. మహ్మద్ షమి (7/57) స్వింగ్ తుఫాన్‌తో ఛేదనలో కివీస్‌ను చావుదెబ్బ కొట్టాడు. 70 పరుగుల తేడాతో కివీస్‌పై గెలుపొందిన భారత్ ఆదివారం

మిగతా 2లో



## రేపు రాహుల్‌గాంధీ పర్యటన



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**


ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ శుక్రవారం రాష్ట్రానికి రానున్నారు. రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు, పాదయాత్రలు చేయనున్నారు. ఒకే రోజు పినపాక, నర్సంపేట, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, రాజేంద్రనగర్ నియోజక వర్గాల్లో ప్రచారాన్ని నిర్వహిస్తారు. శుక్రవారం ఢిల్లీ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలిక్యాప్టర్‌లో ఉదయం 11 గంటలకు పినపాకకు చేరుకోనున్నారు.

మిగతా 2లో

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనే..

# అభివృద్ధి-సంక్షేమం

- తలరాతను మార్చే ఆయుధం ఓటు
- రాజకీయమంటే సినిమా మ్యాట్నీ షో కాదు
- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోతే గోస పడతాం
- పద్మకు ఓటేసి గెలిపించండి.. అభివృద్ధి చేస్తా
- ప్రజలను డివైడ్ చేయడమే బీజేపీ పాలసీ
- మెదక్ ప్రజాశీర్వాద సభలో సీఎం కేసీఆర్



మిగతా 2లో

## కాంగ్రెస్‌కు ఓటేస్తే దరిద్రాన్ని నెత్తిన పెట్టుకున్నట్లే..!

### రుద్రంగి రోడ్ షోలో మంత్రి కేటీఆర్



**రుద్రంగి- ప్రభాత సూర్యుడు**

కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే పోయిన దరిద్రాన్ని మళ్లీ నెత్తిన పెట్టుకున్నట్టేనని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహరావుకు మద్దతుగా రుద్రంగిలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన

మిగతా 2లో

## ఆదివాసీ, లంబాడాలు కాంగ్రెస్‌కు రెండు కండ్లు

### రాష్ట్రంలో హస్తం రావాలి - విజయభేరి సభల్లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

**జనగామ- ప్రభాత సూర్యుడు**



రాష్ట్రంలో పాలనలో మార్పులు రావాలంటే.. హస్తం గుర్తుకే ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలని, దొరల పాలన పోయి ఇందిరమ్మ రాజ్యం రావాల్సిన ఆవశ్యకత ఉందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒక వైపు ఉంటే కాంగ్రెస్, సీపీఐ, కోదండరాం మరో వైపు ఉన్నాయని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో రూ.లక్ష కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. బుధవారం నిర్మల్ జిల్లా బోథ్, నిర్మల్ నియోజకవర్గాల విజయభేరీ సభల్లో పాల్గొన్న రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అంతకుముందు బోథ్, నిర్మల్ కాంగ్రెస్ అభ్యర్థులు ఆడె గజేందర్, శ్రీహరిరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, దాన్ని కాపాడుకోవడానికి జెండాలు.. ఎజెండాలు.. పక్కనపెట్టి కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆదివాసీ, లంబాడాలు కాంగ్రెస్‌కు రెండు కండ్ల లాంటి వారని, ఈ ఎన్నికల్లో చెరో ఆరు టికెట్లు కేటాయించి సమన్యాయం చేశామని తెలిపారు. రాష్ట్రంలో ఓట్లు చీలిపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నీళు

మిగతా 2లో

## బీజేపీకి రాములమ్మ గుడ్‌బై

### త్వరలో కాంగ్రెస్‌లో చేరిక !

### ఒక్కొక్కరుగా వీడుతున్న సీనియర్లు



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**


ఎన్నికల వేళ బీజేపీలో మరో బిగ్ వికెట్ పడింది. సినీతార విజయశాంతి ఆ పార్టీకి గుడ్‌బై చెప్పేసింది. త్వరలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరనున్నది. పోలింగ్ తేదీ దగ్గరపడుతున్నకొద్దీ కీలక నేతలు ఒక్కొక్కరుగా గుడ్‌బై చెబుతుండటం ఆ పార్టీకి ప్రాణసంకటంగా మారింది. 2020లో విజయశాంతి బీజేపీలో చేరింది. జాతీయ కార్యవర్గ

మిగతా 2లో

## చట్టాల ముసాయిదా

## ఓ తప్పుల తడక

### క్రిమినల్ బిల్లులపై ప్రతిపక్ష ఎంపీల అసమ్మతి




**న్యూఢిల్లీ-ప్రభాత సూర్యుడు**

మూడు కొత్త క్రిమినల్ బిల్లులను పరిశీలించేం దుకు నియమించిన హౌం వ్యవహారాల పార్లమెం టరీ స్టాండింగ్ కమిటీకి ఎనిమిది మంది ప్రతిపక్ష ఎంపీలు అసమ్మతి నోట్లు ఇచ్చారు. కొత్త చట్టాలను పరిశీలిస్తే ప్రస్తుత చట్టాలను "ఎక్కువగా కాపీ పేస్ట్" చేశారని పేర్కొన్నారు. హిందీ పేర్లను వ్యతిరేకించారు. సంప్రదింపులు లేకపోవడం, డొమైన్ నిపుణుల అభిప్రాయాల వైవిధ్యాన్ని ప్రతిపక్ష ఎంపీలు ప్రశ్నించారు. మూడు కొత్త బిల్లులతో సహా భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ)-1860 స్థానంలో భారతీయ న్యాయ సంహిత బిల్లు, భారతీయ సాక్ష్యం చట్టం (ఈఏ)-1872 స్థానంలో భారతీయ సాక్ష్యా అధినియం బిల్లు, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్పీసీ)-1973 స్థానంలో భారతీయ నాగరిక్

మిగతా 2లో

## కాంగ్రెస్‌పై ప్రజల ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల ప్రచారానికి బుధవారం చివరి రోజు నేపథ్యంలో ప్రధాని మోడీ ఈ విజ్ఞప్తులు చేశారు. 'ప్రజలు నమ్ముతున్నది బీజేపీ సుపరిపాలననే తప్ప కాంగ్రెస్ బూటకపు వాగ్దానాలను కాదు' అని మోడీ తెలిపారు. 'ఛత్తీసడ్‌గఢ్‌లో త్వరలో ఏర్పాటయ్యే బీజేపీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను, రాష్ట్ర శ్రేయస్సును నెరవేరుస్తుందని నేను హామీ ఇస్తున్నాను' అని మోడీ పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ ప్రజలు డబుల్ ఇంజిన్ ప్రభుత్వ ప్రయోజనాలను చూశారని, దాని అవసరాన్ని తెలుసుకున్నారని మోడీ చెప్పారు. కాంగ్రెస్ నెగిటివ్ రాజకీయాలపై మధ్యప్రదేశ్ ప్రజల తీవ్ర కోపాన్ని బహిరంగ సభల్లో చూశానని మోడీ అన్నారు. రాష్ట్రాభివృద్ధిపై కాంగ్రెస్‌కు విజన్, రోడ్‌మ్యాప్ లేదని ఆరోపించారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా మోడీ ఈ సందేశాన్ని ఇచ్చారు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్, మధ్యప్రదేశ్ బిజెపి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి.

## రేపు రాహుల్‌గాంధీ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

రోడ్ షో, కార్నర్ మీటింగ్ పాల్గొంటారు. పినపాక నుంచి నర్సంపేటకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం రెండు నుంచి మూడు గంటల వరకు నర్సంపేట లో ప్రచారం నిర్వహిస్తారు. నర్సంపేట నుంచి రోడ్డు మార్గం ద్వారా వరంగల్ ఈస్ట్ చేరుకుంటారు. ఆ నియోజకవర్గంలో సాయంత్రం నాలుగు గంటలకు పాదయాత్ర చేయనున్నారు. వరంగల్ ఈస్ట్ నుంచి వెస్ట్‌కు వెళ్ళనున్నారు. సాయంత్రం 6.30 గంటలకు రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో సభలో మాట్లాడుతారు. అనంతరం రాహుల్‌గాంధీ ఢిల్లీ వెళ్లనున్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే దరిద్రాన్ని నెత్తిన పెట్టుకున్నట్లే..!

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ.. తెలంగాణలో మూడోసారి అధికారంలోకి రాగానే కల్యాణలక్ష్మి మాదిరిగానే రాష్ట్రంలో ఉన్న 13.5 లక్షల మంది ఆడబిడ్డలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద 18 ఏండ్లు నిండిన అర్హులైన వారందరికీ నెలకు రూ.3 వేల చొప్పున పెన్షన్ ఇస్తామని తెలిపారు. దేశం, రాష్ట్రంలో 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధికి ఏమీ చేయలేదని విమర్శించారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే రుద్రంగిలో ప్రభుత్వ ఆస్పత్రి, డిగ్రీ కాలేజ్‌ని మంత్రి కేటీఆర్ సహాయంతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ జడ్పీ చైర్మెన్ తుల ఉమ, ఎంపీపీ స్వరూప మహేష్, జడ్పీటీసీ గట్ల మినయ్య, ఎంపీటీసీ మంచే లావణ్య రాజేశం, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి రాములమ్మ గుడ్‌బై

(మొదటిపేజీ తరువాయి)

సభ్యులుగా నియమితులయ్యారు. ఆ తర్వాత ఆమెకు రాష్ట్రంలో ఎలాంటి బాధ్యతలు అప్పగించలేదు. దీంతో తన సేవలను పార్టీ వినియోగించుకోవడం లేదని బాహాటంగానే వెల్లడించింది. దీనిపై ఆమె పలుమార్లు ట్వీట్ల రూపంలో తన అసంతృప్తిని వెళ్లగక్కింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి కూడా దూరంగా ఉంది. దీంతో ఎన్నికల ముందు ఆమెకు పోరాటాల కమిటీ చైర్మెన్ బాధ్యతలను బీజేపీ అధిష్టానం అప్పగించింది. దీనిపైనా ఆమె అసంతృప్తిగానే ఉంది. దీంతో కొంత కాలంగా ఆమె బీజేపీని వీడుతారనే చర్చ మొదలైంది. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి పార్టీని వీడినప్పుడే ఆమె కూడా గుడ్‌బై చెబుతారనే ప్రచారం జోరుగా సాగింది. ఆ సమయంలో పార్టీని వీడట్లేదని కూడా ఆమె వివరణ ఇచ్చింది. కానీ, అనూహ్యంగా బుధవారం బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డికి రాజీనామా లేఖను పంపారు. రాహుల్ గాంధీ సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్టు తెలిసింది. వచ్చే ఎన్నికల్లో మెదక్ ఎంపీ స్థానం నుంచి బరిలోకి దింపుతామని ఆమెకు కాంగ్రెస్ అధిష్టానం స్పష్టమైన హామీనిచ్చినట్టు గాంధీ భవన్‌లో జోరుగా చర్చ నడుస్తున్నది. బండి సంజరుని అధ్యక్ష పదవి నుంచి తొలగించిన తర్వాత నగరశివారులో బీజేపీ అసంతృప్త నేతలంతా ఒక్కచోట భేటీ అయిన విషయం విదితమే. ఇప్పటికే ఆ పార్టీని ఏనుగు రవీందర్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి, రాజగోపాల్‌రెడ్డి తదితరులు వీడిన విషయం విదితమే. బీజేపీ రాష్ట్ర శాఖలో కీలక పదవిలో ఉన్న ఇద్దరు ముగ్గురు నేతలు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా వారు చేశారు. ఆయా పార్టీల్లో ఓ వెలుగు వెలిగిన తాము ఏదో ఆశించి బీజేపీలో చేరితే కనీస గౌరవం కూడా దక్కట్లేదని వాపోయిన సంగతీ తెలిసిందే. అప్పుడే వారంతా మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారనే ప్రచారం జరిగింది. అమిత్‌షా, నడ్డా జోక్యం కొద్దికాలం అసంతృప్తి ఆగింది తప్పితే పార్టీని వీడటం మాత్రం ఆగట్లేదు.

## చట్టాల ముసాయిదా ఓ తప్పుల తడక

(మొదటిపేజీ తరువాయి)

సురక్షా సంహిత బిల్లులను ఆగస్టు 11న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. బిల్లులను 31 మంది సభ్యుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపారు. అది గతవారం నివేదికను ఆమోదించింది. ఈ కమిటీకి బీజేపీ ఎంపీ బ్రిజ్ లాల్ నేతృత్వం వహించారు. అసమ్మతి నోట్లు ఇచ్చిన ఎనిమిది మంది ఎంపీలలో కాంగ్రెస్ ఎంపీ, కేంద్ర మాజీ హౌం మంత్రి పి. చిదంబరం, ఆ పార్టీ ఎంపీలు అధీర్ రంజన్ చౌదరి, రవనీత్ సింగ్, దిగ్విజయ సింగ్, డీఎంకే ఎంపీలు ఎన్.ఆర్. ఇలంగో, దయానిధి మారన్, టీఎంసీ ఎంపీలు డెరెక్ ఓ'బ్రియన్, కకోలి ఘోష్ దస్తిదార్ ఉన్నారు. మూడు బిల్లులపై చిదంబరం, ఓ'బ్రియన్, ఘోష్ దస్తిదార్ తన అసమ్మతి నోట్లలో అవి ప్రస్తుతం ఉన్న చట్టాలకు "బిల్లుల్లో 93 శాతం కాపీ, పేస్ట్" అని అన్నారు. తమ అసమ్మతి నోట్స్‌లో దాదాపు ప్రతిపక్ష ఎంపీలందరూ బిల్లుల హిందీ పేర్లకు వ్యతిరేకంగా రాశారు. బిల్లుల రూపకల్పనలో సరైన సంప్రదింపులు జరగలేదని ప్రతిపక్ష ఎంపీలు తమ అసమ్మతి నోట్లలో ధ్వజమెత్తారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి-సంక్షేమం

(మొదటిపేజీ తరువాయి)



రాష్ట్ర తలసరి ఆదాయం, నాణ్యమైన విద్యుత్, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబర్ 1 స్థానంలో ఉందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని సీఎస్ఐ మైదానంలో మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ఒక రాష్ట్రం అభివద్ధిలో వెనుకకు పోయిందా? ముందుకు పోయిందా చూడాలంటే ఆ రాష్ట్ర తలసరి ఆదాయం గమనించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సమయంలో 2014లో తెలంగాణ తలసరి ఆదాయం ఇండియాలో 18, 19వ ర్యాంక్ ఉందని, ప్రస్తుతం నెంబర్ 1 స్థానంలో ఉందన్నారు. సంక్షేమంలో ఇండియాలోనే తెలంగాణ నెంబర్ 1 అని మనకు సాటి ఎవరూ లేరని తెలిపారు. తెలంగాణలో ప్రజల హక్కుల సాధన కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ చరిత్రలో పేదల సంక్షేమం, నాణ్యమైన కరెంట్, రైతుకు సాగు నీరు, పరిశ్రమలు, ఐటీ రంగాలపై దష్టి పెట్టి పని చేయడం జరిగిందన్నారు. ఆ చరిత్ర ప్రజల కళ్ల ముందే ఉందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్‌కు 50 ఏళ్ల చరిత్ర ఉందని, అందులో సాగు, తాగు నీటి, కరెంట్ కష్టాలు, ఆకలి చావులు, రైతుల ఆత్మ హత్యలు చవిచూడాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పాలనలో చాలా గందరగోళ పరిస్థితులు ఉండేవని, అన్నింటినీ సరి చేసి పదేళ్లలో బీఆర్ఎస్ ఏం చేసిందో ప్రజల కళ్ల ముందట ఉంచడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమం కోసం ఐదు కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. మెదక్‌లో అప్పటి కలెక్టర్ సూచనల మేరకు నీటి తీర్వ బకాయి డబ్బులను రద్దు చేయడం జరిగిందని, నీటి ట్యాక్స్ లేదని తెలిపారు. 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్, రైతుబంధు ఇవ్వడంతో పాటు రైతు పండించిన ధాన్యాన్ని నష్టం వచ్చినా కొంటున్నట్లు వెల్లడించారు. ఎన్నికలు వచ్చాయంటే అబద్ధాలు చెప్పడం, అభాండాలు వేయడం, ఇష్టమొచ్చిన ప్రచారాలు, వాగ్దానాలు చేయడం, జనాలను మోసం చేయడం జరుగుతుంతటదని, ఇది ప్రజాస్వామ్య పరిణతికి మంచిది కాదన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సినంత పరిణతి రాలేదన్నారు. ఎన్నికలు వస్తే పార్టీకి ఒక మనిషి నిలబడతారని, నిలబడిన అభ్యర్థుల మంచి చెడ్డలు చూడాల్సినది ఓటరుపై ఉందన్నారు. ఓటేసి అభ్యర్థి గెలిస్తే ఏం చేస్తారు, ఇంతకు ముందు ఏం చేశారు, వీళ్ల వెనక పార్టీల చరిత్ర చూడాలన్నారు. ఆ పార్టీకి అధికారం ఇస్తే ఏం చేశాయి.. ఏం చేయలేదు గమనించాలని కోరారు. ప్రజల చేతిలో ఉండే ఒకే ఒక్క పెద్ద ఆయుధం ఓటు అని, దాన్ని మంచి చేసే వారికి వేయాలని కోరారు. 30 వ తారీకు జరిగే ఎన్నికల్లో ఓట్లు పడతాయని, 3 వ తారీకు ఎవరో ఒకరు గెలుస్తారని తెలియజేశారు. కానీ అక్కడితో కథ అయిపోదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థిని గెలిపిస్తేనే భవిష్యత్ ఉంటదన్నారు. ఓటు మీ తలరాతను రాస్తదని, ఆలోచించి ఓటేయాలని లేదంటే ఆ ఓటే కాటేసే పరిస్థితి ఉంటదని సూచించారు. తెలంగాణకు కాంగ్రెస్ రూపంలో పెద్ద ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. కేసీఆర్ కు పని లేదని, ప్రజలు కట్టిన పన్నులతో రైతు బందు ఇచ్చి దుబారా చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. రైతు బందు దుభార నా.. ఉండాలా వద్దా.. 24 గంటల కరెంట్ వేస్ట్ అంటున్నారు ఉండాలా వద్దా.. అని ప్రజలను ప్రశ్నించారు. టిపిసీసి చీఫ్ రేవంత్ రెడ్డి 3 గంటల కరెంట్ చాలని అంటున్నారు. ఆ కరెంట్ తో ఒక మడి తడుస్తదా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ, మల్లు భట్టివిక్రమార్క కాంగ్రెస్ వస్తే ధరణి తీసి బంగాళా ఖాతంలో వేస్తాం అంటుండ్రు అని, ధరణీ తీసేస్తే దళారుల రాజ్యం, పైరవీ కారుల రాజ్యం వస్తదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నీ ఓటు తోనే నీ కన్ను పొడిచే పరిస్థితులను తీసుకుని వస్తుందన్నారు. కాంగ్రెస్ అనాలోచితంగా, అవగాహన లేకుండా మాట్లాడుతుందన్నారు. ఉన్న తెలంగాణను ఊడగిట్టి రాచిరంపాన పెట్టిన కాంగ్రెస్ మళ్లీ కొత్త రూపంతో వస్తోందని, మోసపోతే గోస పడతామన్నారు. రాజకీయాలను సులభంగా తీసుకోవద్దని, రాజకీయం అంటే సినిమా మ్యాట్ ని షో కాదని ఎవరో చెప్పారని ఓటేస్తే ఆ ఓటే మనలను కాటేస్తేదని వ్యాఖ్యానించారు. మెదక్ అభ్యర్థి పద్మ నా బిడ్డ అని ఒట్టిగనే చెప్పలేదన్నారు. రామాయంపేట ఆర్డీవో కార్యాలయం, డిగ్రీ కాలేజ్ జీవో తీసుకొచ్చిందని తెలిపారు. పద్మ అనుకుంటే పనులు పూర్తి అవుతాయన్నారు. కాంగ్రెస్ హయాంలో మంజీరాను ఎండ బెట్టిందని, ఇప్పుడు ఘనపురం ఆనకట్ట కింద 40 వేలు పండుతున్నాయి. నీళ్ళు కావాలంటే సంపూర్ణంగా తెచ్చే బాధ్యత తనది అని

## ఫైనల్లో భారత్

(మొదటిపేజీ తరువాయి)

అహ్మదాబాద్‌లో టైటిల్ పోరుకు సిద్ధమైంది. ప్రపంచకప్ ఫైనల్లో టీమ్ ఇండియా అడుగుపెట్టింది. ముంబయిలో బుధవారం జరిగిన తొలి సెమీఫైనల్లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన టీమ్ ఇండియా 70 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 398 పరుగుల ఛేదనలో న్యూజిలాండ్ పోరాడినా ఫలితం లేకపోయింది. డార్లీ మిచెల్ (134, 119 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్సులు), కేన్ విలియమ్సన్ (69, 73 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) మూడో వికెట్‌కు 181 పరుగుల భాగస్వామ్యంతో కివీస్‌ను రేసులో నిలిపారు. కానీ మహ్మద్ షమి ఐదు వికెట్ల ప్రదర్శన కివీస్‌ను కోలుకోనివ్వలేదు. 48.5 ఓవర్లలో కివీస్ 327 పరుగులే చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 4 వికెట్లకు 397 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (117, 113 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులు), శ్రేయస్ అయ్యర్ (105, 70 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్సులు) శతకాలతో చెలరేగగా.. శుభ్‌మన్ గిల్ (80, 66 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సులు), రోహిత్ శర్మ (47), కెఎల్ రాహుల్ (39) రాణించారు.

ధనాధన్ ధమాకా : టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 397 పరుగుల భారీ స్కోరు చేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ (47, 29 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సులు) పవర్‌ప్లేలో కివీస్ పేసర్లపై పంజా విసిరాడు. రోహిత్ దూకుడుతో భారత్ తొలి వికెట్‌కు 50 బంతుల్లోనే 71 పరుగులు చేసింది. రోహిత్ నిష్క్రమణతో గిల్ (80) జోరందుకోగా.. విరాట్ కోహ్లి (117) స్ట్రయిక్‌రొటేట్ చేశాడు. మిడిల్ ఓవర్లలో కివీస్ బౌలర్లతో ఆడుకున్న ఈ జోడీ86 బంతుల్లో 93 పరుగుల భాగస్వామ్యం నమోదు చేసింది. కండరాల నొప్పితో గిల్ క్రీజు వీడగా.. శ్రేయస్ అయ్యర్ (105) ధమాకా మొదలైంది. 35 బంతుల్లో అర్థ సెంచరీ బాదిన శ్రేయస్.. మూడు ఫోర్లు, 8 సిక్సర్లతో 67 బంతుల్లోనే శతకం సాధించాడు. కోహ్లితో కలిసి 128 బంతుల్లో 163 పరుగులు జతచేసిన అయ్యర్ భారత్‌కు భారీ స్కోరు ఖాయం చేశాడు. చారిత్రక శతకం అనంతరం కోహ్లి నిష్క్రమించినా.. కెఎల్ రాహుల్ (39 నాటౌట్, 20 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) ధనాధన్ ముగింపు ఇచ్చాడు. ఆరంభంలో రోహిత్, చివర్లో శ్రేయస్, రాహుల్ దూకుడు భారత్‌ను ముందంజలో నిలిపింది. చివరి పది ఓవర్లలో 110 పరుగులు పిండుకున్న భారత్ 397 పరుగులు చేసింది.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ (సి) కేన్ (బి) సౌథీ 47, గిల్ నాటౌట్ 80, కోహ్లి (సి) కాన్వే (బి) సౌథీ 117, శ్రేయస్ (సి) మిచెల్ (బి) బౌల్ట్ 105, రాహుల్ నాటౌట్ 39, సూర్య (సి) ఫిలిప్స్ (బి) సౌథీ 1, ఎక్స్‌ట్రాలు : 8, మొత్తం : (50 ఓవర్లలో 4 వికెట్లకు) 397.

బౌలింగ్ : బౌల్ట్ 10-0-86-1, సౌథీ 10-0-100-3, శాంట్నర్ 10-1-51-0, ఫెర్గుసన్ 8-0-65-0, రచిన్ 7-0-60-0, ఫిలిప్స్ 5-0-33-0.

న్యూజిలాండ్ ఇన్నింగ్స్ : కాన్వే (సి) రాహుల్ (బి) షమి 13, రచిన్ (సి) రాహుల్ (బి) షమి 13, విలియమ్సన్ (సి) సూర్య (బి) షమి 69, మిచెల్ (సి) జడేజా (బి) షమి 134 , లేథమ్ (ఎల్బీ) షమి 0, ఫిలిప్స్ (సి) జడేజా (బి) బుమ్రా 41, చాప్‌మాన్ (సి) జడేజా (బి) కుల్దీప్ 2, శాంట్నర్ (సి) రోహిత్ (బి) సిరాజ్ 8, సౌథీ (సి) రాహుల్ (బి) షమి 2, బౌల్ట్ నాటౌట్ 2, ఫెర్గుసన్ (సి) రాహుల్ (బి) షమి 6, ఎక్స్‌ట్రాలు : 30, మొత్తం : (48.5 ఓవర్లలో ఆలౌట్) 327.

బౌలింగ్ : బుమ్రా 10-1-64-1, సిరాజ్ 9-0-78-1, షమి 9.5-0-78-7, జడేజా 10-0-63-0, కుల్దీప్ 10-0-55-1.

## కాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

పెద్ద రాళ్లను ఢకొడుతూ కిందికి పడటంతో బస్సు పూర్తిగా ధ్వంసమైంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం వుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఘటన పట్ల ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరణించినవారి కుటుంబ సభ్యులకు రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు అందజేయనున్నట్టు పీఎంఓ ఎక్స్‌లో పోస్టు చేసింది. జమ్ముకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా కూడా తీవ్ర విచారాన్ని వెలిబుచ్చారు. బాధితులకు అవసరమైన సాయాన్ని అందజేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. అభివృద్ధి గురించి పదేపదే మాట్లాడే కన్నా ప్రజా భద్రతకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సీనియర్ కాంగ్రెస్ నేత గులాం నబీ అజాద్ కోరారు.

తరిగామి సంతాపం

ఘోర రోడ్డు ప్రమాదం పట్ల సీపీఐ(ఎం) నేత మహ్మద్ యూసుఫ్ తరిగామి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దొడా జిల్లా మృత్యుకుహరంగా మారిందని, ఇటువంటి ప్రమాదాలు సర్వ సాధారణమై పోతున్నాయని అన్నారు. ఇటువంటి ప్రమాదాలను అడ్డుకునేందుకు వేసిన కమిటీ సిఫార్సులు చేసినా ఇంతవరకు వాటిని ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. సంతాపాలు, సానుభూతులు వ్యక్తం చేస్తే సరిపోదని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఇలాంటివి పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులు అధ్యయనం చేయాలని కోరారు.

## ఆదివాసీ, లంబాడాలు కాంగ్రెస్‌కు రెండు కండ్లు

(మొదటిపేజీ తరువాయి)


.., నిధులు, నియామకాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని చెప్పిన కేసీఆర్.. తెలంగాణ పాలనలో వాటిని ఎందుకు అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయనుకున్న నిరుద్యోగులకు ఈ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మెండిచెయ్యి చూపించారని విమర్శించారు. కుప్టి ప్రాజెక్టు పదేండ్లయినా నిర్మాణం జరగడం లేదని, మళ్లీ అడుక్కునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తండాలు, గూడేలను పంచాయతీలను చేశామని గొప్పలు చెప్పిన కేసీఆర్.. వాటికి పక్కా భవనాలు ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. రూ.వేల కోట్ల బకాయిలు సర్పంచ్‌లకు ఇవ్వకపోవడంతో ఆత్మహత్యలు చేసుకున్నారని.. ఖాళీ మద్యం సీసాలు అమ్ముకొని డబ్బులు తీసుకోవాలని మంత్రి దయాకర్‌రావు చెప్పారని ఇలాంటి వారిని దేనితో కొట్టాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. 80వేల పుస్తకాలు చదివిన కేసీఆర్.. ఇసుక మీద బ్యారేజీ కడుతారా అని ప్రశ్నించారు.

కేసీఆర్ అవినీతికి మేడిగడ్డ బలైపోయిందని, అన్నారం కుంగిపోయిం దని.. సుందిళ్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. గతంలో మంత్రులను సైతం ప్రగతిభవన్‌కు రానీయని ముఖ్యమంత్రి ప్రస్తుతం బడి పిల్లలకు కూడా గులాబీ కండువాలు కప్పుతున్నారని ఎద్దేవా చేశారు. అచ్చంపేట అడవుల్లో పుట్టిన నాకు ఆదివాసుల జీవన పరిస్థితులు తెలుసన్నారు.

# ప్రజా సమస్యలు తీర్చే మహిమలు తెలిసిన

# మహీపాలుడు

# గూడెం



## బిఆర్ఎస్ నియోజకవర్గం యూత్ ఇంచార్జ్ లడ్డు బాయ్

**ప్రజల సమస్యలను ఇట్టే తీర్చే మహిమలు తెలిసిన మహీపాలుడు గూడెం మహిపాల్ రెడ్డి అని బిఆర్ఎస్ నియోజకవర్గం యూత్ ఇంచార్జ్ లడ్డు భాయ్ కొనియాడారు. ప్రజా సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన సమస్యల పరిష్కార మాంత్రికుడు గూడెం మహిపాల్ రెడ్డి జరగబోయే ఎన్నికల్లో పటాన్ చెరువు నియోజకవర్గం నుండి బరిలో ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి పక్కాగా భారీ మెజారిటీతో గెలుస్తున్నారని లడ్డు భాయ్ ధీమా వ్యక్తం చేశారు.**

- హ్యాట్రిక్ కొట్టబోతున్నగూడెం మహిపాల్ రెడ్డి
- ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ ఏర్పాటుకు ముమ్మర కృషి
- కోట్ల రూపాయల నిధులతో నూతన మున్సిపాలిటిల అభివృద్ధికై కృషి
- విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత
- మతసామరస్యంపై ప్రత్యేక దృష్టి

పటాన్‌చెరు-ప్రభాత సూర్యుడు

రెండు సార్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావుల సహకారంతో ఎంతో అభివృద్ధి చేశాడని తెలిపారు. బుధవారం ప్రభాత సూర్యుడు ప్రతినిధితో మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన దాదాపు 60 - 70 కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇంటింటికి మంచినీటి వసతి తోపాటు, కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణము, వీధి దీపాలు, ప్రజల సౌకర్యార్థం అతిపెద్ద మార్కెట్ యార్డ్ సౌకర్యం కల్పించి ప్రజల మన్నలను పొందాడని తెలిపారు. కోర్టు వివాదంలో ఉన్న కోట్ల విలువైన మార్కెట్ యార్డు స్థలాన్నిపట్టుబట్టి ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు ఒప్పించి ఎన్నో సంవత్సరాల సమస్యకు పరిష్కారం చేకూర్చి పెద్ద కూరగాయల మార్కెట్ యార్డును పట్టాన ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత గూడెం మహిపాల్ రెడ్డికే దక్కుతున్నాడని అన్నాడు. మహిపాల్ రెడ్డి చేసిన అభివృద్ధిలో ఇదొక పెద్ద మైలురాయని లడ్డు పేర్కొన్నాడు. పట్టణ నడిబొడ్డులో ఉన్న మైత్రి గ్రౌండ్ కబ్జా కోరల నుండి కాపాడి క్రీడాకారులకు, క్రీడా అభిమానులకు ఎప్పటికీ గుర్తుండేలా కొన్ని కోట్ల రూపాయల స్థలాన్ని కాపాడడమే కాకుండా, మైత్రి క్రీడా భవనాన్ని ఏర్పాటు చేయడం క్రీడాకారులు మరచిపోలేరని అన్నారు. కుల, మతాలకు అతీతంగా హిందు, ముస్లిం, క్రైస్తవుల పండగలను ఆదరించి, ప్రోత్సహించే నాయకుడు మహిపాల్ రెడ్డి అని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన మెట్రో రైలును మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు పొడిగించేటట్టు సీఎం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ మంత్రిమండలిలో తీసుకున్న నిర్ణయంలో మహిపాల్ రెడ్డి పాత్ర కీలకమైందని, ఆయన కృషిని మంత్రి హరీష్ రావు కొనియాడటం హర్షణీయమైందని అన్నారు. ఎంఎంటిఎస్ రైలును జాతీయ రహదారి ఆనుకొని ఉన్న ఇక్రిశాట్ ప్రాంతంలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ప్రజల రవాణా సౌకర్యాలు మెరుగు పరచడమే కాకుండా రోడ్డు ప్రమాదాలను సైతం అరికట్టవచ్చని అన్నారు. మినీ భారత్ గా చెప్పబడుతున్న పటాన్ చెరువు నియోజకవర్గంలో స్థిర నివాసం ఉంటున్న ఇతర రాష్ట్రాల మెజారిటీ ప్రజలకు అండగా ఉంటూ ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సంక్షేమ ఫలాలను ఆయా రాష్ట్రాల ప్రజలకు కూడా చేరవేయడం మహిపాల్ రెడ్డి మంచితనానికి నిదర్శనమని అన్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న సాకి చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చి అందుబాటులోకి తీసుకొనిరావడలో న్యాయపరమైన సమస్యలు ఉండడం వల్ల జాప్యం జరిగిందన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలని గుర్తుచేశారు.





మహిపాల్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్న యూత్ నాయకుడు లడ్డు భాయ్ తదితరులు

## మహీపాలన్న హవాలో కాంగ్రెస్, బీజేపీలు కొట్టుకుపోతాయ్

నియోజకవర్గంలో గూడెం మహిపాల్ రెడ్డి ప్రభంజనం కొనసాగుతుందని, ఎన్నికల ప్రత్యర్థులెవ్వరు ఆ ప్రభంజనాన్ని తట్టుకోలేక కొట్టుకుపోతారని అన్నారు. కాంగ్రెస్,బీజేపీ ఇతర పాటీలేవి మాకు పోటీకావని ధీమావ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితమే పట్టణ కేంద్రంలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు శంకుస్థాపన చేయడం, ఆసుపత్రి నిర్మాణం జరిగితే ఇక్కడి ప్రజలకు వైద్య సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గూడెం మహిపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉంటూ పటాన్చెరు రూపురేఖలనే మార్చారని అన్నారు. గిట్టని కొన్ని రాజకీయ పార్టీలు అభివృద్ధిని జీర్ణించుకోలేక అక్కసుతో అభివృద్ధి ప్రధత మహిపాల్ రెడ్డిని విమర్శించి, వారి స్థాయిని దిగజార్చు కుంటున్నారని అన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్చెరు బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చరిత్రలో నిలువబోతున్నారని లడ్డు భాయ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# భారీగా నామినేషన్ల ఉపసంహరణ

### అత్యధికంగా గజ్వేల్‌లో 72 నామినేషన్లు వాపస్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భారీగా నామినేషన్లు ఉపసంహరించు కున్నారు. ఇందులో అత్యధికులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారే. ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తున్న గజ్వేల్‌లో దాఖలైన 114 నామినేషన్లకు గాను 72 మంది ఉపసంహరించుకోగా 44 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు. సీఎం పోటీ చేస్తున్న మరో నియోజక వర్గమైన కామారెడ్డిలో 58 మంది అభ్యర్థులకు గాను 19 మంది అభ్యర్థులు పోటీ నుంచి వైదొలగగా 39 మంది పోటీలో నిలిచారు. గజ్వేల్ తర్వాత రాష్ట్రంలోనే అత్యధిక నామినేషన్లు దాఖలైన మేడ్చల్ నియోజకవర్గంలో 67 మంది గాను 45.మంది ఉపసంహరించుకోగా 22 మంది పోటీలో మిగిలారు. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజక వర్గాల్లో ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న 332 మంది అభ్యర్థులకు గాను 20 మంది అభ్యర్థులు పోటీ నుంచి వైదొలగగా 312 మంది బరిలో నిలిచారు. రంగారెడ్డి జిల్లాలోని 6 నియోజక వర్గాల పరిధిలో 173 మంది పోటీలో ఉన్నారు. ఇబ్రహీం పట్నంలో 28 మంది, ఎల్బీనగర్‌లో 38 మంది, మహేశ్వరంలో 27, రాజేంద్రనగర్‌లో 25, శేరిలింగంపల్లిలో 33, చేవెళ్లలో 12 మంది అభ్యర్థులు పోటీలో మిగిలారు.

**బుజ్జగింపుల్లో సక్సెస్ అయిన కాంగ్రెస్**

కాంగ్రెస్ పార్టీలో టికెట్లు లభించక రెబల్స్‌గా బరిలోకి దిగిన పలువురు ముఖ్యనేతలు పోటీ నుంచి వైదొలగారు. రాష్ట్ర నాయకులతో పాటు పార్టీ జాతీయ నాయకత్వం రంగంలోకి దిగి వారికి నచ్చచెప్పింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బరిలో నుంచి తప్పుకున్న నేతలకు ఎమ్మెల్సీ, పార్లమెంట్, కార్పొరేషన్ చైర్మన్‌లతో పాటు డీసీసీ అధ్యక్ష పదవులను ఇస్తామని హామీ ఇచ్చింది. దాంతో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారు.. సూర్యాపేట నుంచి పటేల్ రమేష్ రెడ్డి, జుక్కల్ నుంచి గంగారం, బాన్సువాడ నుంచి బాలరాజు. డోర్నకల్ నుంచి నెహ్రూ నాయక్, వరంగల్ వెస్ట్ నుంచి జంగా రాఘవ రెడ్డి. ఇబ్రహీం పట్నం నుంచి దండెం రాంరెడ్డి. పోటీ నుంచి తప్పుకోవడంతో హస్తం పార్టీకి భారీ ఉపశమనం లభించినట్లైంది.



## ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్**



**సంగారెడ్డి- ప్రభాత సూర్యుడు**

ఈ నెల 16లోగా ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు, బి ఎల్ వో లు, సంబంధిత నోడల్ అధికారుల తో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ స్లిప్పుల పంపిణీ, మదర్ రోల్ ప్రింటింగ్, మార్కెడ్ కాపీ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు స్లిప్పుల పంపిణీ చాలా ముఖ్యమైనదని, ప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ముద్రించిన ఓటర్ సిప్పుల పంపిణీ ఈనెల 16 లోగా వంద శాతం పూర్తి కావాలని స్పష్టం చేశారు. ప్రతి ఇంటింటికి, గడప గడపకు వెళ్లి ఇవ్వాలన్నారు. బూత్ లెవెల్ అధికారి, బి ఎల్ వో సూపర్వైజర్ ,సెక్టోరల్ అధికారి సమన్వయంతో ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని, ఓటర్ స్లిప్పుల ఉద్దేశం చెప్పాలని, పోలింగ్ రోజున ఖచ్చితంగా ఓటు వేసేలా చైతన్య పరచాలన్నారు. అప్పుడే వంద శాతం ఓటింగ్ జరుగుతుందన్నారు.ఓటర్ స్లిప్పుల పంపిణీలో ఎవరు నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. అంతకుముందు డిఆర్ఓ నగేష్ మాట్లాడుతూ మదర్ రోల్ ప్రింటింగ్, మార్క్డ కాపీ,తదితరాలపై రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో డిఆర్ఓ నగేష్, రిటర్నింగ్ అధికారులు, ఏ ఆర్ ఓ లు, సెక్టోరల్ అధికారులు, నోడల్ అధికారులు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు, బి ఎల్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## మంచాలలో మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం

**మంచిరెడ్డి మౌనిక ప్రశాంత్ రెడ్డి**



**మంచాల : - ప్రభాత సూర్యుడు**

మంచాల మండలంలో ఎన్నికలలో భాగంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని మంచిరెడ్డి మౌనిక ప్రశాంత్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాలను కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, రైతుబంధు, ఆసరా పింఛన్లు, కెసిఆర్ కిట్లు, సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు మంచినీటి వ్యవస్థ ఉచిత విద్యుత్ కేసీఆర్ ప్రభుత్వంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం అభివృద్ధి దశలో ఉందని గ్రామంలోమహిళలకు ఇంటింట ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు , తొమ్మిది సంవత్సరాల కాలంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేసిన అభివృద్ధి చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంకు ఇంద్ర బిఆర్ఎస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తుంచుకోవాలి

**బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి**





**ఇబ్రహీం పట్నం - ప్రభాత సూర్యుడు :** ఇబ్రహీంపట్నం మండలంలోని పెద్దతుండ్ల, కప్పాపహాడ్, తుర్కగూడ చర్లపటేల్ గూడ గ్రామాలలో రోడ్ షో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్దతుండ్ల గ్రామానికి చెందిన వొలవోతు నర్సింహా గారు సిపిఎం పార్టీని వీడి మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో బీఅర్ఎస్ పార్టీలో చేరారు. తుర్కగూడ గ్రామ సీనియర్ నాయకుడు మద్దెల యాదయ్య కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలోఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కపేష్, మండల అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు,గ్రామ శాఖ అధ్యక్షులు యాదగిరి, సర్పంచ్ యాదగిరి, ఉప సర్పంచ్ రాజ్ రెడ్డి, ఎంపీటీసీ నాగమణి, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడికి వ్యవసాయమంటే తెలియదు

## ప్రజా ఆశీర్వాద సభ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

**నర్సాపూర్- ప్రభాత సూర్యుడు**



నర్సాపూర్ చరిత్రలో ఎన్నడూ లేని విధం గా కనీవిని ఎరగని రీతిలో ముఖ్యమంత్రి కేసీ ఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఉంటుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నర్సా పూర్ పట్టణంలోని వెల్దుర్తి వెళ్లే మార్గంలో గు రువారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను బుధవారం మంత్రి హరీశ్‌రావు స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డిలతో కలిసి పరిశీలించారు. సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను ప్రజలు దీవించాలన్నారు. వ్యవసాయం దండుగా అంటున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి వ్యవసాయమంటే తెలియదని తెలిపారు. హెచ్‌పీ మోటార్ అర్థం తెలియదని ఎద్దేవా చేశారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో 24 గంటలు కరెంటు ఇస్తూ ఎక్కడా బోర్లకు మీటర్లు బిగించకుండా ఆర్థిక సాయం చేస్తూ రైతుబంధు, రైతు బీమా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందని తెలిపారు. సంపదను పెంచండి పేదలకు పెంచండి అన్న నినాదాలు ముఖ్యమంత్రి కేసీఆర్ నిజం చేశారని గుర్తు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ అబద్దపు మాటలకు ప్రజలు మోసపోకూడదని కోరారు. ఈ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, ఆయన అనుచరులు, ప్రజా ప్రతినిధులు నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ సింగయిపల్లి గోపి, బీజేపీ నాయకులు వారి పార్టీలకు రాజీనామా చేసి బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతారన్నారు. ఈ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్సీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి వెంకట్రామిరెడ్డి, లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దోచుకుని, దాచుకున్నవని కక్కాల్సిందే

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి, కోదండ రెడ్డి**

**-పార్టీ నష్టపోయిన పర్వాలేదు తెలంగాణ ప్రజలకు న్యాయం జరగాలి**



**మంచాల- ప్రభాత సూర్యుడు:** ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచాల మండలం జాపాల గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ప్రచార యాత్రలో ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి, కోదండ రెడ్డి మాట్లాడుతూ పార్టీ చరిత్ర ఆ పార్టీ గుణగణాలు కాంగ్రెస్ అభ్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి ఎలా ఉన్నాయో తెలుసుకోవాలి. దేశానికి స్వతంత్రం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ పండిట్ జవహర్లాల్ నెహ్రూ నుండి మన్మోహన్ సింగ్ వరకు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ దేశ అభివృద్ధికి దేశ భవిష్యత్తుకు బాటలు వేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కెసిఆర్ తెలంగాణ గురించి అన్యాయాల గురించి మాట్లాడం తెలంగాణ సాధించడానికి చేసిన త్యాగాలు గాని లేవని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ 1969 లో ఆనాడు విద్యార్థులంతా ఉద్యోగాలు దొరకక డిగ్రీలు చేసుకొని విద్యార్థుల నుండి మొదలైన మదనమోహన్ డాక్టర్ చెన్నారెడ్డి సుదీర్ఘమైన పోరాటం తర్వాత ఇందిరాగాంధీ స్వయానా ఢిల్లీ నుంచి వచ్చి బేగంపేట ఎయిర్పోర్ట్ లో చెన్నారెడ్డికి మాట ఇచ్చి అభివృద్ధి నిరుద్యోగ విషయంలో కంపెనీలు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే పార్టీ నష్టపోయిన పర్వాలేదు తెలంగాణ ప్రజలకు న్యాయం జరగాలి. రైతుబంధు రైతుల ఓట్లతో గెలిచారు. మేము అధికారంలో ఉన్న అకాల వర్షాలు వస్తే వడగండ్లు పంట నష్టం వ్యవసాయానికి పనిముట్లు ఇచ్చాము ఇన్సూరెన్స్ మొక్కజొన్న వరి తరుగు తీసి ప్రజలను ఇబ్బంది పెట్టారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ నేతృత్వంలో ఐదు రోజులు సత్యాగ్రహం చేసిన తర్వాత ఆకృత్యాలు కరెంటు లేక ప్రజలు అప్పుల పాలై రైతులు ఇబ్బందులు పడ్డారు. రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేసిన తర్వాత వ్యవసాయానికి కరెంటు ఉచితంగా ఇచ్చాం ఉచిత కరెంటు దేశంలో మొదలుపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్లో కాదు మొత్తం దేశంలో రుణమాఫీ జరిగింది. 78 వేల కోట్ల రూపాయలు జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ నిరంజన్ రెడ్డి, లక్ష్మీపతి గౌడ్ ,కావలి నరసింహ, ఈసీ శేఖర్ గౌడ్ గుండెమోని జయమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల రాజు దశరథ, పసుపుల రవి, సవత్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

## బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**యాచారం- ప్రభాత సూర్యుడు :** యాచారం మండలం మాల్ గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి మంచిరెడ్డి కిషన్ రెడ్డికి ఎన్నికలలో మద్దతుగా ఉండి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మండల అధ్యక్షులు రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాచ్య భాష, ఓరుగంటి యాదయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 35 మందితో ఎన్సీఈఆర్టీ కమిటీ

**న్యూఢిల్లీ:** 6-12 తరగతులకు సామాజిక శాస్త్రాల సిలబస్‌ను రూపకల్పన చేయడానికి 35 మంది సభ్యుల నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్సీఈఆర్టీ) ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. చరిత్ర, భూగోళశాస్త్రం, రాజకీయ శాస్త్రం, సామాజిక శాస్త్రం, మనస్తత్వశాస్త్రం సిలబస్, టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్‌ను అభివృద్ధి చేయడానికి కమిటీని ఏర్పాటు చేశారు. సాంఘిక శాస్త్రం (చరిత్ర, భూగోళశాస్త్రం, రాజకీయ శాస్త్రం, సామాజిక శాస్త్రం, మనస్తత్వశాస్త్రంతో సహా)కు ఐఐటీ గాంధీనగర్ విజిటింగ్ ప్రొఫెసర్‌గా ఉన్న మిచెల్ డానినో అధ్యక్షతన మరొక 19 మంది సభ్యులతో కలిపి జాతీయ స్థాయి కమిటీకి కొనసాగింపుగా కరిక్యులర్ ఏరియా గ్రూప్ (సీఏజీ) ఏర్పడింది. ఈ తరగతులకు సంబంధించిన పాఠ్యాంశాలు, పాఠ్యపుస్తకాలు, అభ్యాస మెటీరియల్ ఖరారు చేయడానికి జులైలో సిలబస్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కమిటీ (ఎన్ఎస్‌టీసీ) నోటిఫై చేసిందని ఎన్సీఈఆర్టీ ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. ఎన్ఎస్‌టీసీ వివిధ సబ్జెక్ట్ డొమైన్‌లలో కనీసం 11 సీఏజీలను ఏర్పాటు చేయాలని భావించింది. ఇప్పటివరకు, ఇది వినూత్న బోధన, బోధనా అభ్యాస మెటీరియల్, ఐకెఎస్, సామాజిక శాస్త్రాల కోసం సీఏజీలను ఏర్పాటు చేసింది. "ఈ బృందం 3-5 గ్రేడ్‌లతో కొనసాగింపు, సబ్జెక్టుల మధ్య అంతర్ క్రమశిక్షణ, సాంఘిక శాస్త్రంలో క్రాస్-కటింగ్ థీమ్‌ల ఏకీకరణను నిర్ధారించడానికి ప్రిపరేటరీ స్టేజ్ సీఏజీ, అలాగే ఇతర సీఏజీలతో కూడా సమన్వయం చేసుకుంటుంది" అని ఎన్సీఈఆర్టీ నోటిఫికేషన్ పేర్కొంది. కమిటీలోని ఇతర సభ్యులలో భారత ప్రధాని ఆర్థిక సలహా మండలి సభ్యుడు సంజీవ్ సన్యాల్, అసోంలోని కోక్రాఝర్ ప్రభుత్వ కళాశాల చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ బనబీన బ్రహ్మ, చెన్నైలోని సెంటర్ ఫర్ పాలసీ స్టడీస్ చైర్మన్ ఎండి శ్రీనివాస్ ఉన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215